# “భేదము పుట్టెను” (7:1-53)

ప్రభువైన యేసు అనేక బిరుదులతో పిలువబడ్డాడు లేక తెలియబడ్డాడు. “అపారమైన క్రీస్తు,” “సాటిలేని క్రీస్తు,” విలియం బార్క్లే ప్రయోగాన్ని ఉపయోగించితే “సర్వానికి చాలిన క్రీస్తు” అనే మంచి రమ్యమైన, ఆకర్షణీయమైన బిరుదులు అధికంగా ఉన్నాయి. ఏదియెలాగున్నా, క్రీస్తును గూర్చిన యితర వర్ణనలు అంతే సత్యమైనవి, ముఖ్యమైనవి. ఆయన “వివాదాస్పదమైన క్రీస్తు,” “భేదమును పుట్టించిన క్రీస్తు,” “వ్యతిరేక ప్రవర్తనను కలిగించిన క్రీస్తు” అని కూడా పిలువబడ్డాడు. ఎందుకంటె, ఆయన ఎక్కడికి వెళ్లినా గొప్ప వివాదానికిని, తీవ్రమైన ప్రతిఫలాలకును మూలమై ఉంటాడు.

మనం యోహాను 7కు చేరుకునేసరికి, యేసు ఫలితాలకు, గుర్తింపుకు సంబంధించి బహు ప్రాముఖ్యమైన రుజువును ఎదుర్కొంటున్నాం. మనం యింతకు ముందుగానే బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్యాన్ని చూచాం. నీటిని ద్రాక్షారసంగా మార్చడం, దేవాలయాన్ని శుద్ధీకరించడం, సమరయలో ఉజ్జీవం రేపడం, అధికారి కుమారుని, కుంటివానిని బాగుచేయడం, అయిదువేల మందికి ఆహారం పెట్టడం, జీవాహారం ప్రసంగం వంటివి కూడా ముందుగానే గుర్తించాం. ఈ సమాచారమంతటితో మనం ఏమి చేయబోతున్నాం? “యేసు ఎవరు?” అనే ప్రశ్నకు 7, 8 అధ్యాయాలు జవాబు యిస్తూ మనకు సహాయం చేస్తాయి – ఆయన తన్నుగూర్చి చెప్పుకున్న వాటికి జన సమూహాల ప్రతిచర్య ఎలాగుందో గమనించడంవలన ఈ సంగతి తెలుస్తుంది. కొందరు ఆయనయందు విశ్వాసముంచారు కొందరు విశ్వాసముంచలేదు; మరికొందరు ఆయనను చంపగోరారు.

పర్ణశాలల పండుగ సమీపిస్తున్న సమయమందు యేసు గలిలయలో ఉండడంతో 7వ అధ్యాయం ఆరంభమౌతుంది. పస్కా పండుగలో ఈ పండుగ క్రైస్తవులకు అంతగా పరిచయం లేకున్నా, యేసు దినాల్లోని యూదులకు అది ఎంతో ముఖ్యమైనదై ఉంది. దీనిని “ఫల సంగ్రహముల” పండుగ లేక “గుడారముల పండుగ” అని కూడా పిలుస్తారు. ఇది యూదుల సంవత్సరంలోని మూడు గొప్ప పండుగలలో ఒకటైయుంది. పస్కా పండుగకు రమారమి 6 నెలల తరువాత అక్టోబరు నెల మధ్యలో యిది వస్తుంది. ఈ పండుగ కాలంలో జనులు అల్లిక చేయబడిన కొమ్మలతో తాత్కాలికపు పాక వంటిదాన్ని నిర్మించి, ఒక వారం రోజులవరకు అందులో నిద్రిస్తారు తమ పితరులు అరణ్యంలో సంచరించే కాలంలో యిలా పర్ణశాలలో పండుకొన్నారన్న విషయం వారికి జ్ఞాపకం చేయడానికి యిది ఉద్దేశింపబడింది. కోతకాలం తరువాత యిది వస్తుంది గనుక, పంటల సమృద్ధికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికి కూడా అది ఉద్దేశింపబడి ఉంది. ఈ గుడారముల పండుగ వైభవంతో ఉత్సవం జరుపుకునేదై ఉన్నందున, యూదుల పిల్లలకు సంవత్సరంలో యిది ప్రీతికరమైనదై ఉండవచ్చు. “యూదులు మకాము చేయు పండుగ” అని

గుడ్ స్పీడ్ దీన్ని తర్జుమా చేశాడు.[1]

ఈ పండుగ సమయం ఆసన్నమైన కొలది, దేశంలోని ప్రజలు యెరూషలేమునకు ప్రయాణం చేయనారంభిస్తారు. యూదుల పర్ణశాలల పండుగ సమీపించెను గనుక, "... నిన్ను నీవే లోకమునకు కనబరచుకొనుమని" ప్రభువైన యేసు సహోదరులు ఆయనను మునికోలతో పొడిచినట్టు మాట్లాడారు (7:4). అలాగనడంలో, "ఆయన సహోదరులైనను ఆయనయందు విశ్వాసముంచలేదు" (7:5). వారు వ్యంగ్యంగా మాట్లాడారు. "ఈ ప్రాంతపు జనులు నీ చుట్టు మూగుతున్నందున నీవేదో ప్రత్యేకమైన వాడవని అనుకుంటున్నావేమో, ఎక్కువ నాగరికులైన ప్రజలుంటే యెరూషలేము పట్టణానికి నీవు ఎందుకు వెళ్లవు? అప్పుడు నిన్నెవదైనా వెంబడిస్తాదేమో చూడు!" అన్నట్టు వారు వ్యక్తపరచారు! వారు యింకను భూ సంబంధమైన భావాలతోనే ఆలోచిస్తున్నారు. రాజకీయ సంబంధమైన ఒక వ్యక్తి అన్నట్టే వారాయనను తలంచుతున్నారు. మొట్టమొదట యేసు యొక్క ఆలోచన యెరూషలేమునకు వెళ్లకుండా గలిలయలోనే నిలిచి ఉండగోరినట్టు గోచరిస్తుంది. యెరూషలేములో తన ప్రాణానికి ముప్పు కలుగుతుందన్న సంగతి ఆయనకు తెలుసు (5:18; 7:1) గనుక తన తండ్రి యొక్క కాలమాన పట్టిక ప్రకారం కాక వేరుగా ఆయన పని చేయడానికి నిరాకరించాడు (7:6, 8, 30). తత్ ఫలితంగా, ఆయన గలిలయలోనే నిలిచియుండి తన సహోదరులను ముందుగా పండుగకు పోనిచ్చాడు.

తన సహోదరులు వెళ్లిన పిమ్మట, యేసు తానే పండుగకు వెళ్లాడు, అయితే ఆయన సహోదరులు తెలిపినట్టు కాదు. ఆయన యెరూషలేమునకు నెమ్మదిగా వెళ్లి, తన గుర్తింపును ఆయన రహస్యంగానే ఉంచుకున్నాడు.

## "నేను చేయు బోధ నాది కాదు"

సువార్త రచనలో ఈ చోట, పర్ణశాలల పండుగలో యెరూషలేములోని గుంపులు యేసు బోధకు ఎలాటి ప్రతిచర్య కనుపరచారో యోహాను సూచింప నారంభించాడు. గుర్తింపబడకుండగనే ప్రభువైన యేసు పట్టణంలో నడిచిపోతూ నజరేయుడగు యేసును గూర్చి గట్టిగా చర్చించుకొంటున్న చోట ఆగి ఆలకించుతూ ఉన్నట్టు ఆయనను మనం చిత్రించుకొనవచ్చు. ఇంతలో, యూదా మత నాయకులు ఆయన రాక కొరకు వేచియుండి ఆయనతో మరొక సంఘర్షణ కొరకు ఎదురు చూస్తున్నట్టున్నారు. జన సమూహాలే యేసు అనే అంశం మీద విభాగింపబడినట్టున్నారు. "కొందరాయన మంచివాడనిరి; మరికొందరు – కాదు, ఆయన జనులను మోసపుచ్చువాడనిరి" (7:12). ఈ చర్చలు భయముతో కూడిన గుసగుసలుగా కొనసాగాయి. ఎందుకంటె బలవంతులైన నాయకులచే వారు భయపెట్టబడ్డారు. ఈ పలుకుబడి గలిగిన నాయకులవలన యేసు చంపబడాలనే సమాచారం పట్టణంలో వ్యాపింపజేయబడింది. ఆయన పక్షాన చేరినవారికి అదే గతి పడుతుందనే వాతావరణం ఏర్పడింది!

ఈ పండుగ మధ్యలో ఒకప్పుడు, యేసు దేవాలయానికి వెళ్లి అక్కడ కూడియున్న

గుంపుకు ఆయన బోధింపనారంభించాడు. “ఆయన ఎన్నడు చదువుకోపోయినా,” తాను ప్రదర్శించిన ప్రజ్ఞకు యూదా మత నాయకులు ఆశ్చర్యపోయారు (7:15).[2] అయితే తన బోధ తనది కాదని, అది తనను పంపినవానిదేయని యేసు తెలియజేశాడు. పైగా, ఎవడైనా తన తండ్రి చిత్తాన్ని చేయగోరినట్లయితే, “ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును” అని ఆయన అన్నాడు (7:16–19): “అందుకు యేసు – నేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే. ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును ...”

విశ్వాసము విధేయతకు మధ్య ముఖ్యమైన లేక అవసరమైన సంబంధముంది. ఒక రచయిత ఈ విధంగా అన్నాడు: “విశ్వసించువాడే విధేయుడౌతాడు, విధేయుడే విశ్వసించినవాడై ఉంటాడు.”[3] ఈ సత్యము గీతంలో రమ్యంగా వివరించబడింది: “నమ్మి లోబడు.”

> అయితే మనం ఎన్నటికి రుజువు చేయలేం
> ఆయన ప్రేమ యొక్క సంతోషకారణాలను
> ఆ బలిపీఠం మీద మనం అంతటిని పెట్టేవరకు;
> ఆయన చూపిన ఉపకారం కొరకు,
> ఆయన ప్రసాదించిన సంతోషానికి,
> నమ్మి లోబడు వారందరి కొరకు.[4]

అణకువ కలిగి లోబడే ఆత్మ లేక స్వభావము మనలను విశ్వాసానికి ఎలా నడిపిస్తుందో, గర్వమును తిరుగుబాటును గల ఆత్మ లేక స్వభావము అలాగే దేవుని అలక్ష్యం చేస్తుంది. లేక ఆయనను తిరస్కరిస్తుందని ప్రభువైన యేసు ప్రకటించాడు.

తన్ను చంపగోరినందుకు ఆ జన సమూహంలో కొందరిని ప్రభువు గద్దించినప్పుడు, వారికి ఆలాటి ఆలోచన లేదని, ఆయనకు దయ్యం పట్టి అలా అన్నాడని వారు ప్రకటించారు (7:20). వారి సొంత విధానంలో, “నీవు వెర్రి పట్టిన వాడవు” అని వారన్నారు! అయినా, వారిపై ఆయన పలికిన నేరాన్ని స్థిరపరచుతూ, కుంటివానిని ఆయన స్వస్థపరచినప్పుడే యెరూషలేములోని యూదా మత నాయకులే[5] మొట్ట మొదట ఆయనను చంప వెదికారని ఆయన అన్నాడు (7:21–24).

## “నేను పరలోకమునుండి వచ్చియున్నాను”

ఎదుర్కోలు కొనసాగగా జన సమూహాలు ఎక్కువగా తికమక పడుతున్నారు. ఇంత ఎక్కువగా ఆయనపై వ్యతిరేకత వచ్చిన తరువాత కూడా దేవాలయంలో బహిరంగంగా ఆయన బోధకు అంగీకారం దొరికిందంటే, కొందరు ప్రజలు ఆశ్చర్యపోయారు (7:25, 26). యూదా మత నాయకులు యేసును ఆపలేకపోయారంటే, ఆయన ఆ ప్రవక్తయని గాని, మెస్సీయా అని గాని తీర్మానానికి వచ్చారా ఏమి అనే సందిగ్ధంలో కొందరు పడ్డారు. యేసు నజరేతునుండి వచ్చాడనే భావంతో కొందరు బోధింపబడ్డారు (7:27).

మెస్సీయ ఎక్కడనుండి వస్తాడో ఎవరికి తెలియదని వారు తలంచారు మరల, యేసు తండ్రి వద్దనుండి వచ్చాడా లేక దయ్యం పట్టినవాడా తీర్మానించ కొందరు ఆ జన సమూహంలో తంటాలు పడుతున్నారు. వారి తికమకను మనం చూడవచ్చు.

దేవాలయంలోని గుంపులో లేపబడిన ప్రశ్నకు బదులుగా తరువాత ప్రతిపాదన రికార్డు చేయబడింది. తన చుట్టునున్న వారందరు వినునట్టు బిగ్గరగా, ఆయన పరలోకంనుండి పంపబడిన వాడైయున్నట్టు తెలియజేశాడు (7:28, 29): "... మీరు నన్నెరుగుదురు; నేనెక్కడివాడనో యెరుగుదురు; నా యంతట నేనే రాలేదు, నన్ను పంపినవాడు సత్యవంతుడు, ఆయనను మీరెరుగరు ..."

మరోమారు యేసు జనులను దిగ్భ్రమపరచాడు. అనేకులకు అభ్యంతరం కలిగింది. తనను తాను ఏమని చెప్పుకున్నాడో దాని విషయమై నిర్ణయించుకొనడానికి ఆయన వారికే విడిచిపెట్టాడు. తానెవరై ఉన్నాడో దాని విషయంలో అతడు అంతటి ధైర్యంగా చేసిన ప్రతిపాదనలను విన్న తరువాత యేసు అనే ఆయనను గూర్చి ఎవడును తటస్థంగా ఉండలేదు!

## "నా యొద్దకు వచ్చి త్రాగవచ్చు"

దేవాలయంలో యేసు పలికిన మాటలు యూదా మత నాయకులకు భయంకరమైన దేవ దూషణకంటె తక్కువగా వినిపించలేదు. యేసు దేవుని కుమారుడని చెప్పుకొంటున్నట్టు వారికి విదితమైయుంది. దానికి ఫలితంగా, వారు ఆయనను బంధింపగోరారు. అయినా, వారు అలా చేయలేకపోయారు. మరి యింకా ఎవని కాలమానం ప్రకారం కూడా యేసు అదుపు చేయబడడానికి నిరాకరించిన సంగతిని యోహాను జ్ఞాపకం చేశాడు (7:30). అధిక సంఖ్యాకులు యేసును విశ్వసించే కొలది నాయకుల ఘోరమైన భీతి ప్రత్యక్షమయింది (7:31). పెరుగుతున్న వారి విశ్వాస విషయంలో జనులు గొణుగు తున్నారన్న విషయం పరిసయ్యులు విన్నప్పుడు, దేవాలయపు కావలివారు ఆయనను పట్టుకొని వచ్చేలా వారు పంపారు (7:32). మరలా, వారు యేసును – సమయం కాకముందే బంధింపలేకపోయారు మరియు అది యింకా కొంత కాలం ఉండవలసి యుంది (7:33–36).

ఆ పండుగ యొక్క అంత్య దినమున, యేసు మరల లేచి బహిరంగంగా తాను మెస్సీయనని చెప్పుకున్నాడు. ఈ సమయంలో తాను జీవజలమైయున్నట్టు యేసు తెలిపాడు. పర్ణశాలల పండుగ యొక్క వైదిక కర్మకు సంబంధించిన భాగం జరుగుతున్నప్పుడు ఆయన ఈ సంగతి చెప్పియుండవచ్చు. ప్రతి దినము ఒక యాజకుడు సిలోయమను కోనేటి వద్దకు ప్రయాణం చేసి, బంగారు పాత్రను నీళ్లతో నింపి, సైనిక కవాతువంటి ఊరేగింపుతో దానిని అతడు దేవాలయానికి తెస్తాడు. దేవునికి కృతజ్ఞతార్పణగా ఆ నీరు అక్కడ పోయబడుతుంది.[6]

ఆనందదాయకమైన ఈ ఉత్సవం కొనసాగుతుండగా, ప్రభువైన యేసు యిలా అన్నాడు: "–ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను.

నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను" (7:37, 38). యేసును గూర్చి యోహాను వ్రాసింది కూడా ఈ సమయంలో సమానమైన ప్రాముఖ్యత కలిగియుంది. "తనయందు విశ్వాసముంచువారు పొందబోవు **ఆత్మ**నుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక **ఆత్మ** ఇంకను అనుగ్రహింపబడియుండలేదు" (7:39).

ఆ పండుగ సమయంలో యేసు తన బోధను తీవ్రం చేసియున్నందున, విన్నవారి ప్రతిచర్య తీవ్రంగానే ఉంది. ఆ పండుగ అంతంలో కొందరు "–నిజముగా ఈయన ఆ ప్రవక్తయే అనిరి; మరికొందరు – ఈయన క్రీస్తే అనిరి" (7:40, 41). వారి తీవ్రత గలిలయలో అయిదు రొట్టెలు రెండు చేపలను తినిన అయిదు వేలమంది తీవ్రతకు సమానంగా ఉంది (6:14). యేసును దేవుని వద్దనుండి పంపబడినవానిగా అంగీకరించ డానికి వారు సిద్ధపడ్డారు. యేసు చెప్పిన దానికి మరికొందరు నిరసన తెలిపారు. మరి కొందరైతే ఆయన బంధింపబడాలన్నంతగా కోపోద్రేకులయ్యారు. ఈ అధ్యాయమంతటిని సంగ్రహం చేయాలన్నట్టుగా యోహాను యిలా వ్రాశాడు: "కాబట్టి ఆయనను గూర్చి జన సమూహములో భేదము పుట్టెను" (7:43).

దేవాలయపు అధికారులు ప్రధాన యాజకుల వద్దకు తిరిగి వచ్చినప్పుడు, వారు రిక్త హస్తములతో వచ్చారు. వారు కూడా, అచ్చరువు కొలిపేలా ఆయన చేసిన ప్రతిపాదనలను బట్టి ముగ్ధులై, యేసు విషయంలో వారు భయభక్తులను ప్రదర్శించారు. ఆ బంట్రౌతులు – "ఆ మనుష్యుడు మాటలాడినట్టు ఎవడును ఎన్నడును మాటలాడ లేదనిరి" (7:46). నాయకులు ఆ సంగతి విన్నప్పుడు, వారు కోపంతో మండిపడ్డారు. ప్రధాన యాజకులును, పరిసయ్యులును ఆ బంట్రౌతులను వెక్కిరించి, యేసుచే ఏమి తెలియనివారును, బుద్ధిహీనులును మోసపరచబడ్డారన్నారు. "లేదు" అనే జవాబును ఎదురు చూచి, నాయకులు ఆ బంట్రౌతులతో యిలా అన్నారు: "మీరు కూడ మోసపోతిరా? అధికారులలో గాని పరిసయ్యులలో గాని యెవడైనను ఆయనయందు విశ్వాసముంచెనా?" (7:47, 48). యోహాను సువార్త రచనలో నీకొదేము రెండవమారు ప్రత్యక్షమౌతాడు.

ఆ సభలో సభ్యుడైయుండిన నీకొదేము ముందుకు వచ్చి – ఒకడు చెప్పిన దానిని వినకయు చేసినది చూడకయు ధర్మశాస్త్రము అతనిని నేరస్థునిగా ఎంచినదని తన తోటివారికి గుర్తు చేస్తాడు (7:50, 51). యేసునందలి ఒకని విశ్వాసం ఒప్పుకొనడానికి యిది చాలదు. పిరికివాడై దేవుని వెదకేవానికి యిది ఒక అడుగు ముందుకు వేసినట్టు అయ్యుంటుంది. గతంలో యితడు రాత్రివేళ యేసు వద్దకు వచ్చాడు. ఏదియేలాగున్నా, యేసునందు నీకొదేము విశ్వాసం ఎదుగుతూ ఉంది; అయితే అతడు యింకను రహస్యమైన శిష్యుడుగానే ఉండిపోయాడు. ఎందుకంటె అతడు యూదా మత నాయకులకు భయపడ్డాడు. నీకొదేము యొక్క కామెంట్‌కు వారి ప్రత్యుత్తరం త్వరగాను కోపంతోను వచ్చినదై ఉంది: "నీవును గలిలయుడవా? ..." (7:52). వారు హేతుబద్ధంగా ఆలోచించడం లేదు; వారు బదులిస్తున్నారు. సత్యాన్ని కనుగొనడానికి వారు యిష్టపడడం లేదు; యేసు పక్షంగా మాట్లాడేవాని నోరు మూయించడానికే వారు పూనుకున్నారు.

"నీవు మూఢుడువా, బుద్ధిహీనుడువా లేక భిన్నమతావలంభివా?" అని అడిగినట్టు వారి ప్రశ్న ఉంది. యేసు వివాదాస్పదమైనవాడుగా చెప్పబడిన ఈ అధ్యాయంలో నీకొదేము యొక్క ప్రత్యక్షత సముచితమైన ముగింపుగా పని చేస్తుంది. సంకుచితత్వాన్ని బట్టిగాని గర్వాన్ని బట్టిగాని విభాగించే ప్రజలు యిట్టివారై ఉంటారు గాని యేసు విషయంలో మాత్రం అది వాస్తవం కాదు. ఈ సువార్త రచన యొక్క ఆరంభంనుండి, సత్యాన్ని ఆధారం చేసికొని కష్టమైన ఎన్నిక చేసికొనేలా ప్రజలు విడువబడ్డారు (1:11, 12). అంతంలో ప్రజలు ఆయన్ను ప్రేమించవచ్చు లేదా ద్వేషింపవచ్చు (7:7). ఏ విధమైన తీర్మానం లేకుండా మనం ఉండడాన్ని యేసు నిరాకరించాడు.

## ముగింపు

అమెరికా చరిత్రలో, అలామో యుద్ధం ధైర్యమైన తీర్మానాలకు ముఖ్యమైన ఉదాహరణగా ఉంది. ఆరువేలమంది మెక్సికో సైనికులను నడిపించిన శాంటా అన్నా అనే సైన్యాధిపతిని ఎదిరించడానికి 1836లో రెండువందల కంటె తక్కువైన జనులు సాన్ ఆంటోనియ, టెక్సాస్‌ను కాపాడ నిలిచారు. వారు అసాధ్యమైన కష్టాలను వ్యతిరేకించుతూ రెండు వారాలు అలామోనును ఉంచుకున్నారు. మార్చి 5న, తప్పక చివరి దాడికి ముందు టెక్సాస్ యొక్క సైన్యాధిపతి విలియం బారెట్ ట్రావిస్ రాత్రి తన సైనికులను చివరి మీటింగుకు పిలిచాడు. తరువాత రోజున దండెత్తేవారు గోడలను కూల్చనైయున్న సంగతిని ఎరిగి, అతడు తన ఖడ్గాన్ని దూసి, నేలమీద ఒక గీత గీచాడు. అలామోను కాపాడగోరినవారు ఆ గీతమీద నిలువమని చెప్పాడు. ఒకని వెంట ఒకడు అలా చేశాడు. జిమ్ బౌవీ రోగియై పడకపై పడియుండి, ఆ గీత మీదికి తనను కూడా తీసికొనిపొమ్మని చెప్పాడు. 184 మందిలో కేవలం ఒక్కడు మాత్రమే ఆ గీతమీద నిలవడానికి నిరాకరించాడు. మరుసటి దినాన అలామోను కాపాడ నిలిచినవారందరు యుద్ధంలో చనిపోయారు. ఆ రోజున గీతమీద నిలిచిన వాడెవ్వడూ లేడు! ఒక తీర్మానం చేసికోవలసి ఉంటుంది.

గత సంవత్సరం సువార్త కూటంలోని ఆహ్వానానికి ఒక కాలేజి యువ విద్యార్థి ముందుకు వచ్చాడు. అతడు చేసిన ప్రతిపాదన యోహాను 7నుండి వచ్చింది. అతడు ఒక కార్డుమీద యిలా వ్రాశాడు: "చాల కాలం నేను కంచెమీద కూర్చుంటానికి ప్రయత్నించాను, కంచె ఏదీలేదని ఎరగడానికే." నిజంగా, నిర్ణయంలేని స్థితిలో నిలిచి యుండడానికి మార్గమే లేదు. యేసు వద్దకు వచ్చేసరికి కంచె మీద కూర్చునే వీలుండదు. నీవు యేసు పక్షంగాగాని లేక వ్యతిరేకంగా గాని తీర్మానం చేసికొన్నావా?

---

సూచనలు

[1]*The Bible, an American Translation*, ed. J. M. Powis Smith and Edgar J. Goodspeed (Ghicago: University of Chicago Press, 1939). [2]సన్‌హెడ్రిన్ ఎదుట నిలిచి పేతురు యోహానులు ప్రదర్శించిన ధైర్యానికిని వారి

విశ్వాసానికిని అపో. 4:13లో యిలాటి కామెంట్ చేయబడింది. [3]Dietrich Bonhoeffer, *The Cost of Discipleship* (New York: Macmillan Co., 1937), 69. [4]"Trust and Obey" by D. B. Towner. Music by J. H. Sammis. [5]5:1–18 చూడు. [6]R. K. Harrison, "Feast of Booths," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 1:535.

## మూడు వచనాల యోహాను సంక్షిప్త వర్ణన

> ఇప్పుడు ఆ చివరి దినాన, ఆ పండుగ యొక్క మహా దినాన, యేసు నిలిచి, "–ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి **తీర్చుకొనవలెను.** నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి **జీవజలనదులు** పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు" (7:37–39; ఒత్తి పలికింది నాది).

1. "దప్పి తీర్చుకొనడం" (7:37) సమరయ స్త్రీని (4), జీవాహారపు ప్రసంగాన్ని (6), మరియు యేసునందు విశ్వాసముంచాలనే దాన్ని ఖరారు చేస్తుంది.

2. "విశ్వాసముంచువాడు" (7:38) అనేది విశ్వాసాన్ని పెంచడం ఈ సువార్త రచన యొక్క ఉద్దేశం అయ్యున్నట్టు గుర్తు చేస్తుంది (20:31).

3. "జీవజలం" (7:38), సమరయ స్త్రీకి ప్రభువైన యేసు చెప్పిన దానిని గుర్తు చేస్తుంది (4:13, 14), "జీవాన్ని" ప్రసాదించే విషయం గుర్తు చేయబడింది.

4. "ఆత్మ" (7:39), ఈ పుస్తకంలో మరల ప్రస్తావించనైయున్న పరిశుద్ధాత్మను గూర్చి చెప్పబడింది (14; 16).

5. "మహిమపరచబడడం" (7:39) – యోహాను సువార్త అంతా యేసునందు దేవుని మహిమను చూడడమే. మహిమ యొక్క కడపటి దర్శనం సిలువలో ప్రదర్శింప బడింది.